Regd No. N 44
M. 3813

విశేషపత్రికం ౧

గోలకొండ పత్రిక

ప్రతిసోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక 103428

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను తా. ౬. ౧౯౬౪ తారణ సం. చైత్ర శు. ౧౪ [3-2-13X3] గురువారము ● సంచిక ౫౦

ఇంఫాల్ రోడ్డునుండి జపానువారి పలాయనము

బంగళా ఖాతములో శత్రుసంచలనం

మణిపూర్ జపానుతో తుది వరకు పోరాడనున్నది

బర్మారంగములో యుద్ధమంతా మణిపూర్ రాష్ట్రమునకు చుట్టుపట్లలోనూ, ఇంఫాల్ పరిసరములలోనూ కేంద్రీకరింపబడియున్నది. ఇంఫాల్ ను పట్టుకోవాలెనని జపానువారు చాలా తీవ్రమైన ప్రయత్నములు జరుపుచున్నారు. కాని ఇంఫాల్ మైదానములో అడుగుపెట్టినప్పటికీ అచటినుండి చెదరినారు మార్గమధ్యమే పోయినారు. ఈ అదను చూచుకొని మనశత్రుఘ్నదళము వారిపై తుపాకులను కాల్చి చాలానష్టము కలిగించినది.

తరువాత పెద్దజపాను దళమొకటి టిడ్డిమ్-ఇంఫాల్ రోడ్డుపైయున్న మనరక్షకదళాన్ని పారద్రోలి పురోగమనము చేయబోవుచుండగా సంగాలీమోర్లు దళమొకటి దానితో తలపడెను. హోరాహోరిగా యుద్ధము జరిగినది. ఇంతలోనే శత్రువులనెదిరించి వచ్చుచున్న మరాఠా, ఘూర్ఖా దళములు వారితో కలిసెను. అందరును కలిసి జపానుదళములను ప్రతిఘటించిరి. కాని శత్రువులు గూడా తమ స్థలము నుండి కదలకుండా యుద్ధము చేయుచునేయుండిరి. కాని సూర్యోదయమైన తరువాత [illegible]

[illegible]

పసిఫిక్ రంగం

[illegible]

రుమేనియాలో జర్మనుల పాట్లు

[illegible]

బుడాపెస్టు రాకపోకలబందు

[illegible]

సైనాహద్దు మీరరాదు

[illegible]

రైల్వే రేట్ల హెచ్చింపు

—

క్రొత్తఢిల్లీ, ఏప్రిల్ ౪

నేటి ఉదయము కేంద్రశాసనసభలో యుద్ధరవాణా సభ్యుడు సర్. ఎడ్వర్డు బెంథాల్ గారు ఇండియా ప్రభుత్వము రైల్వే రేట్ల హెచ్చింపును ఆపివేసినదని హర్షధ్వనులమధ్య తెలిపిరి.

[illegible]

జర్మనీపై విమానదాడి

[illegible]

క్యాసినోరంగం

[illegible]

రష్యా-ఫిన్లాండు రాజీ

[illegible]

తెనుగు కంపోజిటరులు కావలయును

పనినిబట్టి నెలకు ౪౦ రూపాయిల వరకు జీతము ఇయ్యబడును.

వార్ఫెడెల్ మిషను పై ప్రింటు చేయుగల మిషన్‌మన్ కావలయును.

తెనుగు, ఇంగ్లీషు ప్రూఫురీడరు కావలెను. పనినిబట్టిజీతం.

గోలకొండ పత్రికాలయం

రష్యా అమెరికాల సంబంధాలు

[illegible]

బ్రిటన్! ఖబర్దార్!

[illegible]

పండిత శుక్లాపుత్రునికి శిక్ష

[illegible]

ఆర్థిక చిత్తుశాసనమునకు వైస్రాయిగారి అంగీకారం

—

క్రొత్తఢిల్లీ, ఏప్రిల్ ౧

కేంద్రప్రభుత్వమువారి ఆర్థికసూచనలను ౧౯ ఏప్రిల్ ౧౯౪౪ నుండి అమలులో పెట్టుటకై ౩౧ మార్చినాడు వైస్రాయిగారు అంగీకరించారు కనుక ఇది శాసనమైపోయినది.

[illegible]

బ్రిటిషిండియా మహాసేనాని రాక

[illegible]

గోలకొండపత్రిక

తారణ సం॥ర చైత్ర శు ౧౦ సోమవారము

అమెరికా సం. రా. ఆశయాలు.

అమెరికా సంయుక్త రాష్ట్రము యొక్క రాజ్యాంగ కార్యదర్శి [స్టేటు సెక్రటరీ] అగు కార్డెల్ హల్‌గారు అమెరికా ఇప్పటినుంచి అవలంబించనున్న విదేశ రాజ్యాంగ సిద్ధాంత సూచనలను పదిహేడింటిని ప్రపంచానికి ప్రకటించినారు.

పూర్వపు యుద్ధములో అనగా ౧౯౧౪-౧౮ సం॥ అమెరికా సభాపతిగా ఉండిన వుడ్రోవిల్సన్‌గారు ౧౪ సిద్ధాంత సూత్రాలను ప్రకటించిరి. కాని వాటిని యుద్ధం ముగియగానే వారి మిత్ర రాజ్యాలుకానీ, తుదకు వారి అమెరికా సెనేటుకాని వాటిని ఒప్పుకొనక పోయెను. ఫలితం! సున్న!

గత యుద్ధములో జర్మనులు విజృంభించినప్పుడు ఇంగ్లీషు మంత్రిగా నుండిన లాయిడ్‌జార్జిగారు అమెరికాతో "నీ చేయూత యిప్పుడు కావలెను... " అని "Help! the freedom of the world is at stake" ప్రపంచ స్వాతంత్ర్యము మునిగిపోతున్నది. దాన్ని ఉద్ధరించు" అని వాపోయెను. అమెరికా దేశముకూడా సజావనోత్సాహియై యుండిన అవిష్ణు మూర్తివలె ఆ త్రముతో సహాయానికి దిగెను. యుద్ధము ముగిసిన వెంటనే ప్రపంచ స్వాతంత్ర్యము మాటను అందరు మరచిపోయిరి. తర్వాతికథ అందరికీన్నీ తెలిసినదే.

ఈయుద్ధం ప్రారంభమైననాటి నుండి మళ్లీ ప్రపంచ స్వాతంత్ర్యము అందరికీన్నీ జ్ఞాపకంవచ్చినది. కాని మళ్లీ యుద్ధంముగిసిన వెంటనే దాన్ని మరచిపోయ్యేరు సుమా అని ప్రపంచములో మహాపురుషులని ప్రఖ్యాతిగాంచినవారంతా, పెరల్‌బక్, ఎచ్. జీ. వెల్స్, బర్నార్డుషా, లాస్కీ, బెయిల్సుఫర్డు, ఫిషర్, జాన్‌గంతర్ దంపతులు, థాంకస్‌మేన్, వెండెల్‌విల్కీ, ఎందరనీ మూర్ఖకోలది తుదకు వేలకొలది విజ్ఞానధనులు అంటూనే వున్నారు.

ఇప్పుడు—అనగా యుద్ధము మొదలయిన నాలుగేండ్ల తరువాత అమెరికా కార్యదర్శి ౧౭ సూత్రాలను ప్రకటించినాడు. అందు అతలాంతిక ధర్మశాసనమును అన్ని దేశాలకున్నూ ప్రయోగించుట ఒకటి అని తెలిపినారు. కాని అచ్చటనేవారు సందిగ్ధముగాచెప్పియున్నారు. 'అధర్మశాసనమునకు అర్హతసంపాదించుకోవలెనంటే ప్రతిజాతియున్నూ స్థిరమైనట్టి వృద్ధికరమైనట్టి ప్రభుత్వము" కలిగి యుండవలెనట! అంటే యేమిఅర్థము. ఆఫ్రికాలోని నీగ్రోల రాజ్యాలకు యుద్ధానంతరము స్వాతంత్ర్యందొరకునా లేదా? ప్రపంచములోని యితర పాలిత దేశాలకు స్వాతంత్ర్యము దొరకునా లేదా? ఫ్రెంచివారు మళ్లీ మేము మా సామ్రాజ్యాన్ని పూర్తిగా స్థాపించుకొంటాము అని అంటున్నారు. లెబనానులో అప్పుడే యీ ఫ్రెంచువుట్టనేపుట్టింది డచ్చివారుఅంతా పోగొట్టుకొన్నను యుద్ధానంతరమిత్రమండలి గెలిస్తే మా రాజ్యాలన్నీ మాకు వస్తవి అనే భావనతో ఉన్నారు.

"ప్రతిదేశము చిన్నదికానీ పెద్దది కానీ న్యాయశాస్త్రప్రకారము సరిసమానముగా చూడను" అనియు

"శాంతిభంగోత్తే ప్రతిదేశము సమానస్వాతంత్ర్యము కలిగి యుండును" అనియు

"ప్రతిదేశము తన రాజ్యాంగము తానే నిర్ణయించుకొనును" అనియు

"అన్నిదేశాల ఆంతరంగిక ప్రభుత్వాలలో ఇతరులకు జోక్యముండదు" అనియు హల్‌గారన్నారు కాని వారి తుది వాక్యం మళ్లీ కాస్త అస్తవ్యస్తముగా ఉన్నది.

"పరాధీనదేశాలు స్వాతంత్ర్య కాంక్ష కలిగినప్పుడు వాటికి తోడ్పడుట స్వతంత్రదేశాలవిధియైయున్నది పరదేశాలకు "సంరక్షణకర్తలను, విచారణకర్తలను, ధర్మకర్తలను (Mandatories, trustees or agents) అనేవారంతా తమ వశమునున్న దేశాలు ఆర్థికముగా విద్యా విషయికముగా, వృద్ధియై స్వాతంత్ర్యవిధులను, ధర్మాలను నిర్వహించుటకు అర్హత సంపాదించు కొనునట్లు సహాయ పడవలెను" అని అన్నారు.

౧౭ సూత్రాలలో ఏమైనా మంచియున్నట్లు ఉండినచో అవన్నియు ఈ అంత్య సూత్ర ప్రవాహములో కొట్టుకొని పోయినవి.

అమెరికాకాని, ఇంగ్లండుకానీ, రష్యాకానీ, పరాధీన ప్రపంచముపై ఏమైనా ఔదార్యము చూపించితే దానిని స్పష్టముగా, అసందిగ్ధముగా, ద్వంద్వార్థరహితముగా, తెలుపవలెను. శ్లేషాలంకారికుల నానార్థ పద్యాలవలె మాటలు చెప్పితే యిప్పుడొక అర్థం యుద్ధమైనతర్వాత మరొక అర్థం గత యుద్ధములో విల్సన్ ౧౪ సూత్రాలకైనట్లుగా ఈ ౧౭ సూత్రాలకు కానీ, అతలాంతిక ధర్మశాసనానికికానీ ముందు వచ్చినట్లయితే శాంతిసాగర ధర్మశాసనానికికాని అపార్థాలుకల్పితమై మొదటి ఆట క్రిందికిదిగును.

ప్రపంచానికి యుద్ధానంతరము మూలస్తంభాలు రష్యా, అమెరికా, ఇంగ్లాండు దేశాలనుట స్పష్టమే. వానికి నిజంగా ధర్మబుద్ధి, ధర్మాసక్తి కలుగవలెనుకాని అదిలేకుంటే ౧౭ సూత్రాలైనాసరే ౧౭౦ సూత్రాలైనాసరే ఏమిన్నీ లాభకారులు కానేరవు.

తెల్లసిపాయిల దుండగము

[illegible] మార్చి ౨౭వ తేదీ సాయంత్రము ఇద్దరు తెల్లసిపాయిలు అతి [illegible] పోవుచున్న యిద్దరు స్త్రీలను పట్టుకొన పోయిరి. ఆ స్త్రీలు పరుగెత్తి పోయిరి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సాయంత్రము మొదలిడిరి. చాలామంది గుమిగూడిరి [illegible] ఆగిపోయినవి. పోలీసు [illegible] [illegible] [illegible] [illegible] ఈసమయములో ఒక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పాలైనతమ వాళ్లఆనంద [illegible] పట్టుకొనిసైనిక పోలీసులకు అప్పగించారు.

అమెరికాయుద్ధాశయాలు

అమెరికా సంయుక్తరాష్ట్ర కార్యదర్శి గారగు కార్డెల్ హల్ గారుఇటీవల అమెరికా అవలంబింపనున్న విదేశాంగతంత్రములో ౧౭సూత్రాలు ఉన్నవని యిట్లు ప్రకటించారు.

౧. ఇప్పుడు మా శత్రువులను శీఘ్రముగా ఓడించుట మొదటి పని మా ప్రజలకు క్షేమము సుఖముకలిగించుట మావిధి.

౨. అన్ని దేశాలతో స్వాతంత్ర్యము, సమానత న్యాయము, నీతి, అను సూత్రాలతో సహకారం పొందుట అదియే మాకున్ను యితర దేశాలకున్ను క్షేమకరము.

3. ఇకముందు అన్నిదేశాల మధ్యశాంతిని స్థాపించుటకై ఒక అంతర్జాతీయ సంస్థను ఏర్పాటు చేయవలెను. శాంతికై అవసరమైతేబలప్రయోగం చేయుటకున్నూ ఆసంస్థవీల్పడవలెను.

౪. రాజకీయ విభేదాలవల్ల ప్రపంచ శాంతిభంగముకలిగే సమయములో ఆట్టితగాదాలను విచారించే టందుకు సంఘమువుండి, వాటి ద్వారాపరి ష్కరింప బడవలెను.

౫. ప్రపంచ శాంతిభంగ కరమైన తగాదాలపరిష్కారము నకుఅంతర్జాతీయ న్యాయస్థానం ముండవలెను.

౬. అంతర్జాతీయ సహకారముతో ఆయుధ సామగ్రులను సాధ్యమైనంతతక్కువ చేయవలెను.

౭. యుద్ధానంతరము శాంతినికాంక్షించే అన్ని దేశాలను శాంతిశ్రద్ధతతో, నాగరిక జీవనము ముసర్వతో ముఖ్యాభివృద్ధిగా సంపు నమ్ము చేయుటకై సోవియట్ యూనియన్, గ్రేట్ బ్రిటన్, అమెరికా, చైనాదేశాలు యీ ప్రకటనచేయుచున్నవి.

౮. ఈచతుర్దేశ ప్రకటన అమలులోనికి వచ్చిన తర్వాత దేశములతను తమరక్షణకై యితరసహాయ మున్న పాట్లు, నిర్బాట్లు [illegible] కొలుఅవసరముండేవు.

౯. అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడిచే సమయములో విరోధరాజ్యాలపైశాంతిని ఉంచవలెను-ఇట్టి శాంతిజర్మనీ, జపాను, ఇటలీ వారున్నుకాని ఆచరణలన్ను తమజాత్యాధిక్యతను దౌర్జన్యమును విడచిఅందరి తోపాటు శాంతి నియమాల ననుసరించే వరకు ముండ వలసి వచ్చును

౧౦. వ్యాపారమును ఏక్కువ ఆటంక ముండరాదు షరతులను నష్టదాయక మైసాధారణ పద్ధతులయ్యతిరేకమైనపద్ధతుల నవలంబించారు,

౧౧. తనిక దేశాలను బీదదేశాలకు సమానలాభదాయకముగా యుండేటట్లున, వాణిజ్యవ్యవహారాలు సమరసముగాజరిగి పోవుటకై మళ్ళీ ఒకమారు వివిధదేశాలు నాణెములు స్థిరమైన మారకపు రేట్లుతోచలామణి అయ్యే వ్యవస్థ చేయబడ వలెను.

౧౨. అట్లాంటిక్ ప్రతముననుసరించి చిన్నదే గాని పెద్దదేగాని అన్నిరాజ్యాలకు శాంతి, స్వాతంత్ర్యం ఆర్థికాభివృద్ధులు చేసుకొనుటకు ఏక్కువ వలయునుకాని అంటుకాని ప్రతి రాజ్యము తోమాసన్నత మరుగాను, అభివృద్ధి కరముగా రాజ్యాంగచేయుకొనుటకు బుజావు చేసుకొనేయూ యితర దేశాలతో నియమానుసారంవర్తించుచూ తగాదా కేవైనా యుంటేశాంతి పద్ధతులలో పరిష్కరించు కొనేటందుకు ఒప్పుకొని యుండవలెను-

౧౩- చిన్నపెద్ద భేదము లేకుండా అన్నిరాజ్యాలను న్యాయ సూత్రాలు ఒకేవిధముగా యుండవలెను- అంతర్జాతీయ శాంతి వ్యవస్థయీ సమానత్వమే పునాదిగా యుండ గలదు-

౧౪- ఇతర రాజ్యాలకు బాధాకరము కాకుండా ఏదేశమైన తాత్కాలిక తమయిష్టము వచ్చిన రాజ్యాంగ విధానము నేర్పాటుచేసికొన వచ్చును-

౧౫- దేశముల యొక్కఅంతరంగిక రాజ్యాంగ వ్యవస్థతో యితరదేశ మొకరోక్య మేమియు యుండదు-

౧౬- ప్రపంచ శాంతిభద్రతల భంగముకలిగించె శక్తులను అణచుట్టించుటకు ఇంటి స్వాతంత్ర్యప్రియు దేశములకు, వ్యక్తులకు కర్తవ్యాంతరము లేదు-

౧౭- స్వతంత్రజాతుల వారికి తమపై అధారపడి, స్వాతంత్ర్యము కోరుచున్న వారికట్లు కొన్ని బాధ్యతలున్నవి ఆట్టిప్రజలకు, విజ్ఞానార్థికాది సౌష్టవము గలిగించి, బాధ్యతలు యీయుతను స్వపరిపాలన చేసుకొనే అర్హతకలిగించడం [illegible] [illegible] ఫిలిప్పైన్సు చేసినట్లు!

సురేష్‌వైద్యాకు శిక్ష

అంబాలా మార్చి౩౦

అంబాలాలో పత్రికా ప్రతినిధిగా యున్న సురేష్ వైద్యాగారు, సైన్యము చరి, విమాన దళములకేమి [illegible] [illegible] సైనిక న్యాయస్థానము వారు విచారించి ఆరు దినముల శిక్ష విధించినారు.

ఊర్ధ్వపుండ్రాలు.

కొందరికి "విభూతిరేఖలు" దిద్దుకొనుటలో తద్వారా ఇతరుల చిల్లర తప్పులను పట్టడం అది నాస్యముని ఆనందించుకోవడం ఒక విశిష్టత కాబోలు "౧౩౧ ఏండ్లముందు ఆంధ్రోద్యమ విత్తనం నాటినారు." అనుచోట ౧౩ లేక ౨౧ ఉండవలెను. అని సవరించినారు. కృతజ్ఞత. ఆ దేశభాలలోనే దాని క్రిందనే "గురజాడ అప్పారావు వర్ధంతిలో రెండవరో అప్పారావు" అని రెండు మారులు వ్రాసినారు. అప్పారావు ఆనేవరు తెనుగువారిలో పుట్టలేదు. అప్పాగారావు అని ఉండవచ్చును. "ఇట్టి పొరపాట్లాక విషయముకాదు" లేండి. అదే పత్రికలో అదేపుటలో "చైత్ర శు. ౨ శనివారం" అను శీర్షిక క్రింద సంపాదకీయం. పత్రిక రయీసా అధికారమందు "ఇట్టి పొరపాట్లాక విషయంకాదు". ఆంతకుముందు పత్రికలో "స్వాతంత్ర్యబట్లు" అని వ్రాసినారు. ఇది ఏ నక్షత్రము స్థాని బట్టి "ఇట్టి పొరపాట్లాక విషయంకాదు" తర్వాత పత్రికలో "మహాత్మ గాంధీజన్మ" అన్నారు, ఆది ఏమిటి? మహాత్మ్యదీక్షుల పేరుఅన్నియు ఇంకా మించు తప్పులువచ్చారేమో. ఆ తప్పు తప్పు కానిన్ని కాదువలెదు.

"తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ వినర వేమ"

"అఘమర్షణ."

ఇంగ్లీషు 'మీజాన్' క్రొత్తపత్రిక

శు. ఘ. వ. నిజాంగారు ౩౦-౬-౪౩ సూచే దక్కనులో ఇట్లు వ్రాసినారు.

దీని కాగితంసైజు చూచేదానికి బాగాలేదు. అద్దాదిక్షంగా ఉన్నది అప్పు బాగాలేదు. పైగా కొన్నిపదాలు చదివేదానికి రావు. అయితే భావ బాగుంది. కానైతే కేవలం పండిత వర్గం అర్థంచేసుకుంటుంది. సాధారణ విద్యతో చదువలేరు. ఇంత్తానికి ఏక్కువశ్రద్ధచేసి పైతో సాలను తొలగించితే ఈరాష్ట్రములో మంచి పత్రిక అనిపించుకొనవచ్చును. అయినా ఇదైనా ఒకంతకు మేలేకదా!

కస్తూరిబాయి స్మారకనిధి

కలకత్తా మార్చి౩౦

కస్తూరిబాయి స్మారక నిధికి కార్యదర్శి శ్రీ ఎ.వి. ఠక్కర్ గారు, కేటివరకు కస్తూరిబాయిస్మారకనిధికి రు౧౦౦౦౦౦౦ కలకత్తాలో వసూలైనవనీ తెలుపుచున్నారు వీరుయిక్కడ నుండిఢిల్లీద్వారా గాంధీబాయికి కెళ్ళగల౯.

కాంగ్రెసుపై దృఢనమ్మకము

గుజరాత్ సంస్థానిక పరిపాలనా ఎన్నికలు జరిగినవి, వాటిఫలితాలను బట్టికాంగ్రెసు పైనను కాంగ్రెసు అభ్యర్థుల పైనను ప్రజలకున్న సృఢ విశ్వాసము వ్యక్తమవుచున్నది యీ క్రింద యివ్వబడిఫలితాలను చూస్తే విషయము బాగాబోధపడును.

వీరంగాంలో మొత్తము ఓట్లుగలవి గానుగల, పంచమహాల్లాలో ఆకాశిగాను ౨౫, కైరాలో ౩౦కి గాను ౩౨అభాపు నా బామజిల్లా లోకలబోర్డులందు ౪౩కు గాను ౩౦ఆయాము వా భావుపట్టణము ౫౩కు గాను ౫౩పూర్తిగా సూరత్ పట్టణములో ౪౦కుగాను ౩౫,సూరత్ జిల్లా లోకల్ బోర్డులో౩౫కి గాను మొత్తముకలా న్నిఓట్లు కాంగ్రెసుపార్టీకి వచ్చినవి.

జర్మనులు మమ్ములనాపినారు

అమెరికా యుద్ధకార్య దర్శిహెన్రీ యల్. స్టిమ్సన్‌గారు ఒకపత్రికా ప్రతినిధుల సభలో మాట్లాడుచు "మేము అనుకొన్న ఆశయమును సాధించ కుండానే క్యాసినోవద్దమమకు రావలసివచ్చినది. దీనికారణము, జర్మనులు మమ్మాపుటయే. కానిఇటలీ యుద్ధములో మాకింతవరకు ముఖ్యప్రదేశాలన్నీ వశమైనవి వీటియొక్క ఫలితము క్రమక్రమముగా గానికబడదు' అని చెప్పెను.

ఆంధ్ర రత్న సంగీత సాహిత్య బోధ నాలయము

ఈ తారణ సం॥ చైత్ర శు॥ ౫ లు బుధవారము నాడు అలంపూరు గ్రామములో పైబోధనాలయము ప్రారంభింపబడును, సంగీత సాహిత్య విద్యాభ్యాసకులకు సౌకర్యములు కలిగింపబడును, ఆచిరకాలములో బోధనాలయమునకు బ్రిహ్మశ్రీ వొంగర్చేడు కృష్ణశర్మగారు అమూల్యముగ ప్రసాదించిన స్థలమున ఒక శాల నిర్మింపబడనున్నది అందు సంగీత సాహిత్యములు ఉండును చెప్పెనము. అంతవరకు సంగీతపు తరగతులు మెందలు జేట్టెనము. ఆలమ్పకు సహృదయులు విద్యార్థులుగా చేరుయొద్యమమునకు చేయూతనిత్తురని ప్రార్థన, వివరములకు వ్యవస్థాపకులను విచారించవలయును,

బో॥ శ్రీనివాసులు

సా॥ ఉపాధ్యాయులు, X॥ రామకృష్ణశర్మ.

అమెరిగప్‌చుప్

ఇండియా కార్యదర్శి ఆమెరీగారు పార్లమెంటులో ఇండియాను గురించిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తు ప్రస్తుతము ప్రభుత్వమునకు వ్యతిరేకముగా కాంగ్రెసువారు. జాతీయవాదులు ముస్లింలీగువారు ఏకమైనారని ఈసందర్భములో సోరెన్సన్‌గారు లేచి ఏమండీ! భారతదేశములో ప్రభుత్వానికి సహ్య జరిగిన అసమయమేగాక, యితరఅపజయాలు అమెరీగారికి తెలుసునా? అయితే వాటిని గురించి వారి అభిప్రాయమేమి? అనిరి ఆమెరీగారు జవాబిచ్చుచు ఈవిషయము ఒకటి రెండు మాటలతో తేలేది గాదనిరి.

మ్యాక్‌గవర్న్‌గారు; భారతీయ శాసన సభలోని ఓటమి, మొన్నటి కామన్సులోని ఓటమి వంటిదేనా? అని అడిగిరి

సోరెన్సన్‌గారు: ప్రభుత్వాన్ని ఓడించినవారిలో ఏక్కువమంది కాంగ్రెసేతరు లేనట నిజమేనా? అనిప్రశ్నించిరి.

అమెరీగారు నిరుత్తరులైరి

మీకు తెలుసునా?

నాల్గుకిలబాబులు చేయుదానికి నలుకైవేలటన్నుల రాతిని బొగ్గు కావాలె

౧౯౪౦ సంవత్సరమునుండి అమెరికా ౧౪౦,౦౦౦ యుద్ధవిమానాలను తయారు చేసినది

అంతాతయార్టిక సముద్రములో విడిచె టప్పటికి ఒక్క బ్రిటిష్ నౌక ౩,౫౦,౦౦౦ పౌనుల ఖరీదవుతుంది.

ఎవరెస్టుకు మించిన శిఖరం

ఉత్తర చైనాపశ్చిమాంగిరాష్ట్రములో ఒక పర్వతశిఖరము ఎవరెస్టు కంటె ఎత్తైనది ఉన్నదని,యిది భూగోళ పటాలలో చూపించ బడలేదని దాని ఎత్తు ౩౦,౦౦౦ అడుగుల నీటుల ఎతైకరా ప్రైంట్; కొన్నాళ్ళదు ఎవరెస్టు ఎత్తు ౨౯,౧౪౦ అడుగులు.

జపానుగారి పవిత్రమైన పర్వతము ఫ్యూజియామా, గాలిలో,ఉగుడారు తుంది.

ధోతి జామా.

గుంగాధీజాముల ధోతిజామా అన్నట్లు యిదేమిటిదే వస్తువు కాదుకుపంచి! హిందూ ముస్లిం ఐక్యతా సాధనం ధోతి పైజామా సమ్మేళనం- దీని సృష్టికర్త లాల్ అర్జున్‌సింగ్ అని కానవని భావిస్తున్నారు ఒకవోతి పైకొన్ని కుట్లువేస్తే పైజామా అవుతుంది-ఒక ధోవతిలోనే రెండు పైజామాలు కూడ చెయ్యవచ్చు-

జాకోబాబాదు-కాశ్మీర్ రైల్వే

ప్రభుత్వము వారు సింధులోనిజాకోబాబాదు-కాశ్మీర్ రైల్వేను కొంటామని నోటీసు పంపినారు. దానివిలువ ముప్పది లక్షల రూపాయలని. దానిపై సంవత్సరానికి ప్రతిశత ౪వంతున లాభము వస్తుందని తెలియుచున్నది.

నడిపట్నంలో చక్కలవిందు

సారిమవాలి పట్నములో నట్టనడివీథిలో ఒక ఖాళీ యింటి యందు ఏప్రిల్ ౨ వతేది ఉదయము ఒక అనాథస్త్రీ శవము పడియుండెను. దానికి వ్యాగ్ సంస్కారము చేయని కారణము శవము కుళ్ళినవి. ఉదయమువరకు అచ్చటనే పడియుండెను. రాత్రియందు నక్కలు చాలావరకు ఆశవమును తిని తీసినవి-ఉదయమునవా ర్తమునక్కలు కాకులు వందల మంది చూస్తుయుండగా మానవజాతిని ధిక్కరిస్తు ఆశవాన్ని పీక్కొని తింటున్నవి

చాలెంజుకు చాలెంజ్

"నల్లగొండజిల్లా రైతుమహాసభ ఆహ్వానసంఘ ఆదాయ విజ్ఞప్తి" శ్రీమతి ఆరుట్ల కమలాదేవి నా కొమారులైయున్న సుజాతాదేవుడి డా॥ రంగారెడ్డి గారివద్ద మంజూరీయ్యాకున్న సమయమున నావిజ్ఞప్తిని అందచేసెను. యీవిజ్ఞప్తి "పత్రికలో చూపిన లెక్కలు యదార్థములుకావు; రుజువుచేయుటకు వీరికి ఆహ్వానసంఘమువారు చాలెంజు" వ్రాయబడినది. దీనిపైన నేను చాలెంజ్ చేయుచున్నాను. లెక్కలు శుద్ధతప్పు. ప్రతిది మోసము దురభిప్రాయముతో నిండియున్నట్లు ఆడాలతులో ఇస్తె గాకా చేసుచేసి నిరూపణచేయగలను. వారుసరేనంటె.

ఇట్లు
భాజ్జం

ఖమ్మం తాలూకా పరిధమాంధ్ర మహాసభ

ఖమ్మం తాలూకా కమిటీవారిచే తాలూకా మహాసభను రాయన్న పేట పట్టిలోని జానకీపురమునందు జరుపగలందులకు లోగా నిర్ణయింపబడియుండెను. యీవిషయమై ఆలోచించుటకు గాఉన్నపేట పట్టి కార్యకర్తలు ౨౮-౩-౪౪ తేదీ సాయంత్రము చిరునోముల గ్రామమునందు సమావేశమైరి. యీ సమావేశమునకు శ్రీయుతచిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు అధ్యక్షతవహించిరి. మహాసభ నిర్వహణకు అవసరమైన విషయములు చర్చించి ఆహ్వానసంఘమును యేర్పరచటమైనది.

ఖమ్మంతాలూకా కమిటీఎన్నికలు

తాలూకా కమిటీ నూతనఎన్నికలు 3 ఖుర్దాదు (౭-౪-౧౯౪౪) శుక్రవారం మధ్యాహ్నం గం. ౧ కు ఖమ్మం పట్టణమునందు జరుపుటకు నిశ్చయించవైనది. గావున సభ్యులెల్లరు సకాలమునకు దయచేయవలెను.

శిలావర్షము

కారుసాముల జాగీరు నాగరుకర్నూలు తా॥

ఈగ్రామములో ౧౭-౬-౫౩ నాడు రాళ్ళవాన కురిసినది. ఈవర్షమువలన పరిపూర్తిగా నశించిపోయినది. చేదినెపల్లి, మద్రీకల్లు మరియు కొన్ని కొల్లాపురసంస్థాన గ్రామాలుకూడ చాలా నష్టపడినవి. పేదలజీవనాధారము నశించిపోయినది. ఇదివరకే కంట్రోలు ధాన్యము చెల్లగట్టినారు. ఇప్పుడు గ్రామములో తినుటకు లేదు. ఈరాళ్ళు నాలుగురోజులవరకు కరుగలేదు. గాలికిచెట్లుపడిపోయినవి. పశువులుకూడ నశించినవి. ఈపరిస్థితులలో రైతులకు ఆహారధాన్యము లేక బాధపడుటయేకాక సర్కారుకిస్తుపన్ను చెల్లించుట చాల దుర్భరమగును. కావున యీ కారుసాముల జాగీరుయిలాఖా నల బుగారు కిస్తుపన్ను మాఫీ యిచ్చినట్లయిన జాగీరురైతుల ఘోర దురవస్థ కొంతవరకు తగ్గగలదు.

దాదాపు మూడు నాలుగువందల పుట్లధాన్యము ఈరెండుమూడు గ్రామములలో నశించినది. పశువులకు మేతకూడ లేదు.

౧౭-౬-౫౩ నాడు జనగామతాలూకా గూడూరు బొమ్మెర (మట్టా) పాలకుర్తి, వడిచపల్లి, యిరువెన్ను, తొర్రూరు, గానుగాడులలో వడగండ్ల (రాళ్ళ) వర్షములు కురిసి కోతకుయున్న పంటలు పచ్చికాలి వరిపైరులు చిత్తనముకూడ వెళ్ళినట్లు లేకుండనష్టము అయినవి. ప్రభుత్వమునకు పంచనామాకొరకు దరఖాస్తులు పెట్టుకొన్నారు.

చెర్యాల ప్రాంతములో కూడ రాళ్ళవర్షములు పడినందున మాఫీలకొరకు దరఖాస్తులు పెట్టుకొనగా గిరుదావర్ సాబుగారు వచ్చి సూడు వీసముల పంట పండేసూచనలేదని పంచనామాలుచేసినారు. ప్రజలలో కొంతసమ్మకం కల్గింది.

గరిసెల రక్షణ

గరిసెలను గాదెలని పాతరలని అంటారు. అవి మూడువిధాలుగానుండును. భూమిలోపల చేదబావులవలె త్రవ్వి అందు ధాన్యమునింపి మూసివేయుట. రెండవది ఇండ్లలోనే భూమిలో ఒకగజములోతు త్రవ్వి దానిపై కొట్టిడీకట్టి మిద్దెపైనుండి గవాక్షమునుండి ధాన్యముపోయుట. మూడవది పెద్దగుమ్ములలో నింపి మెత్తుచేయుట. మొదటి దానిలో ధాన్యము నిండుగానుంచిన అందు కంపులేచి కొన్నిదినాలలో విషవాయువేర్పడును అందు పురుగుపుట్టును. కాని ధాన్యమంతయుచిగానుండును. పూర్వము ధాన్యము ఎక్కువగా పండించేవారు. తమ బయటిపొలాలలో భూమిపాతరలుకట్టించి అందు ధాన్యము నింపేవారు. దొంగలుకూడ వాటిని ముట్టుకుండిరి, ఎందుకనగా వానిని తెరచి అప్పుడే ధాన్యము తీసుకొనుటకు పోయినచో లోపలి విషవాయువు వారికితగిలి వారు వెంటనే చచ్చుచుండిరి. అయితే యజమానికిఅవసరమైనప్పుడు 3దినాలు ముందుగా అపాతరను జాగ్రత్తగా తెరచి వెళ్లి వచ్చేవాడు వాయువంతయు శుభ్రమయినతరువాత మూడవ నాడు వెళ్ళి తీసుకొమ్మపోసేవాడు. ఇప్పుడీ పాతరలు ఆచారంపోయినది, రెండవది మూడవది ఆచారములోనున్నవి. వరంగల్, కరీంనగరు, నల్లగొండ జిల్లాలవారు పెద్దగుమ్ములను అనగా ౧౨ శేర్ల పల్లాలు ౬౦ పల్లాలైనా పట్టునట్టువి అల్లించి వాటిక్రింద నాలుగుమూలలలో యెత్తుబెట్టుదురు. పందికొక్కులు గుమ్ములను కొరుకకుండుటకై యీయెత్తు. అట్టి గుమ్ములను ఒకరొకరు ౧౦-౨౦-౩౦ అనేకవిధములుగా పెట్టుదురు

ఇప్పుడు ధాన్యమో ధాన్యమని ప్రభుత్వం ప్రజలకు కూతలుపెట్టుచున్నారు. గరిసెలలో చాలా ప్రాంతాలలో ధాన్యం పురుగుపట్టి నుసిఅగుచుండును. పందికొక్కులు ఎలుకలు జొరపడి కొంత భాగము సర్కారువారికికూడా తెలియకుండా తమ ధాన్యంపన్నును తామే వసూలుచేయుచుండును. హాటుకులుపెట్టి కొంతధాన్యంచెడును గరిసెలను సిమెంటుతో అడుగున పైన తారుతో కట్టించుటకై రైతులకుశేను. తమనివాసములకేసరిగా గరిసెలుంటే తమధాన్యాలకేదర్జా యెక్కుడిది. ఈకారణాలచేత రైతులు నష్టపడుచున్నారు ఈవిషయాన్ని ప్రతిప్రాంతములోని రైతులు తమతమ అనుభవములను పురుగులు తుట్టెలు పట్టకుండా పుచ్చిపోకుండా నానికానుండా పందికొక్కులు ఎలుకలు నాశనం చేయకుండా ఏయేయుపాయాలు శ్రేష్ఠమైనవో తెలుపుట చాలా ముఖ్యము. గోలకొండ పత్రిక ద్వారా అనుభవముగల రైతులు తెలుపుదురుగాక ...... మరియు వ్యవసాయశాఖవారున్నూ రైతులకు అందుబాటులోనున్న (కెమికల్) రసాయనిక మందులను గరిసెలలో చల్లుటకు తెలుపవలెను. మరియుగరిసెలు కట్టించే పద్ధతులనుగూర్చి నమూనాలిచ్చి కట్టించి ప్రచారము చేయవలెను.

ధాన్యమును గరిసెలలోనిలువయుంచునప్పుడు చెడకుండా యుంచుటకై కొన్నిపద్ధతులను తెలుపుచున్నాను.

రైతులు అనాదిగా ఆచరించే మొదటిపద్ధతిని మరువరాదను. ధాన్యము కల్లములో బాగాయెండినతరువాత గరిసెలలో పోయవలెను. మరియు రెండుమూడు కొకమారైన బయటికితీసి బాగా యెండబోసి మరల గరిసెలలో పోయవలెను.

(౧) గరిసెలలో ధాన్యముపోసేదానికి ముందుగా గరిసెలను శుభ్రముచేయవలెను. సున్నము వేయించవలెను, అడుగున ప్రక్కలందు రంధ్రాలుయుండకూడదు. వీలైన వారు గరిసెలఅడుగులను కంకర గచ్చుతో ధిమ్మిసుచేయించి పైన సిమెంటు వేయించవలెను. అట్లుచేసిన ఎలుకలు కొక్కులు రావు. గరిసెలను పూర్తి చినతర్వాత అవి బాగుగా ఆరవలెను. ఏమాత్రమున్నూ తడియుండకూడదు, గుమ్ములలో పోయువారు గుమ్ములను పూతపూసి తుడు అపూత బాగా ఆరి గట్టిపడి యుండవలెను. కాస్త తడియుంటే ధాన్యం పుచ్చిపోవును.

(౨) గరిసెలు చీకటికొట్లుగా యుంటే పురుగు పడదని జనుల విశ్వాసము. కాని అది అబద్ధము. చీకటిలోనే పురుగుపుట్టి వృద్ధియగును. కావున చీకటిగరిసెలను కట్టు ఆచారము మానుకోవలెను. వెలుతురులో పురుగులు ఎరుగవు. చీకటిలోనే అది సుఖముగా వృద్ధిపొందునది గుర్తించి గరిసెలను చీకటికొట్లుగా నిర్మించుటను మానుకోవలెను. (౪) ధాన్యానికిఅనగా వరిబియ్యము, సజ్జలు, జొన్నలు, కొర్రలు, పప్పుధాన్యాలు, గోధుమలు, రాగులు, మున్నగువాటికి సుర్సుపురుగులు రెండుజాతులు. ఒకటి రెక్కలజాతివి. రెండవది పురుగజాతివి. ఈ రెండును రెండు విధాలుగా నుండునని శాస్త్రవేత్తలు నిర్ణయించినారు. వీటిని యింగ్లీషులో వీవిల్ Weevl అంటారు. మొదలు ఈ జాలిలో చేరును. వాటికి సూదివంటియాలి మొనయుండును. దానితో అవి గింజలనుబొర్రపెట్టును, ఆ ఎధముగా గింజలు బొర్రపడుటయేకాక కొన్ని సన్నని బుక్కపిండివలె నుసినుసియైపోవును. ఆ పురుగులు గింజలలోనే పుట్టును. అందేపెరుగును, అందేగుడ్లుపెట్టిచచ్చును, ఎగిరిపోయ్యేధాన్యం పురుగులు గూడా యుంటే, గింజలు కొన్నిమారులు

హనుమకొండ

నియోగి విద్యార్థి వసతిగృహ స్థాపన

హనుమకొండలో ఇంటర్మీడియేటు కాలేజి వుండి పరస్థానిక నియోగి బ్రాహ్మణవిద్యార్థులకు వసతి పొందలగువాటికి చాలాయిబ్బందిగానుండుటను గ్రహించి ఈలోటునుతీర్పు సదుద్దేశ్యముతో మ. రా. శ్రీ. శ్రీగూడూరు రామానుజరావుగారు దేశముఖు, కీ. శే. తమజనకుని స్మారకార్థము (౫౦౦౦) అయిదువేల భూవిరాళము కొసంగు వాగ్దానముచేసి నియోగి బ్రాహ్మణవిద్యార్థి గృహము యేర్పాటుచేయుటకు స్థానిక ప్రముఖులు పేర ఆహ్వానము బంపగా ౨-౪-౪౪ బుధవారము ౧౯౫౩ స్థానిక ప్రముఖులు ఖాజీఖాందారమున సమావేశమైరి. మ- రా. మాదిరాజురామకోటేశ్వరరావుగారు అడ్వొకేటు అధిపత్యమున సభజరిగెను. వసతిగృహమయొక్క ఆవశ్యకతనుగూర్చి సభ్యులందరు ఏకాభిప్రాయులై భూవిరాళమును ప్రసాదించిన శ్రీ రామానుజరావుగారికి కృతజ్ఞతలర్పించెయబడెను వసతిగృహ నిర్మాణమునకై స్థానిక ప్రముఖ కార్యకర్తలు, దేశముఖులైన శ్రీఉదయరాజు కోటేశ్వరరావుగారు రెండెకరములభూమి నిచ్చెదమని వాగ్దానమొనర్చిరి. యీదు కార్యక్రమము జరుపుటకై యీదిగువ పాలకవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడెను.

శ్రీ శ్యామా పంతు లక్ష్మణరావుగారు (కాలేజ్) వసతిగృహమునకు పాలకులు (రెక్టర్) గా పనిచేయుటకు దయతో అంగీకరించిరి

శ్రీరామకోటేశ్వరరావుగారు మాపనుకు పరిరూపాయలు ప్రసాదింతురని వాగ్దానమొనర్చిరి.

కార్యనిర్వాహక సభాసమావేశము౧౫ చ ౬ ఖుర్దాదు న్ను ౧౩౫౩ఫ యేర్పాటు చేసినపిదప సభ సమావేశమయ్యెను.

పాలకవర్గము

అధ్యక్షులు: శ్రీయుత మాదిరాజురామకోటేశ్వరరావు అడ్వొకేటుగారు

ఉపాధ్యక్షులు: శ్రీగూడూరు రామానుజరావుగారు దేశముఖు

౨. ఉదయరాజు రాజేశ్వరరావుగారు బి యె, యల్ యల్.బి. దేశముఖు

కార్యదర్శి: కాళోజి రామేశ్వరరావుగారు వకీలు హైకోర్టు

సహాయకార్యదర్శి: హర్కార్ వెంకటశ్రీనివాసరావుగారు వకీలు, మట్టెవాడు

౨. పెండ్యాల రాఘవరావుగారు

మరియు ౧౫మంది సభ్యులు ఏర్పాటైరి.

ఎన్నికలు

సూర్యాపేటలో శ్రీ,,పోనుగంటి రంగయ్యగారి భవనమందు సుమారు 92మంది ప్రాథమిక సభ్యుల సమావేశమై కొన్యదన్య గారిచే కార్యనిర్వాహక వర్గము ఎన్నబడినతర్వాత కార్యనిర్వాహక వర్గము ఈసంవత్సరమునకు ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు……

ఆల్లాపుర్గం గ్రామము అందోలు తాలూకాలో చేరినది ౨౧/౬/ ౧౩౫౩ తేదిన కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడెను

… …

చైత్రశు ౫ జోగిపేట ఆర్యసమాజ భవనములో శ్రీ బి. రాం గుప్తగారి అధ్యక్షతలో గొప్పసమావేశము జరిగి క్రొత్తయెన్నికలు ఎల్లరి ఆమోదముతో గావింపబడియెను. మరియు సభ్యులయెన్నికల అనంతరం ఒక వ్యాపారశాల స్థాపించవలెనని నిశ్చయించిరి.

కొడంగల్ హిందూ ప్రజామండలి శాఖయొక్క యెన్నికలు జరిగెను

ఉదయముగా చేయితవచ్చును, లార్వా సుస్సేలు అని కొన్నిటిని తాలలో ఆలూను, ఈపురుగుల గుడ్లు పిల్లలు అవుచుండును ఆ సుస్సేలు నలిచిన స్త్రీ బలకవలెకాస్త అంటుకొని, ఈ పురుగుల వృద్ధికొట్లకొలది గా కలుగుచుండును, వీటిని వృద్ధికాకుండా నాశనముచేయుటకై కొన్ని ఉపాయములు బాగుని పరిశోధించి ప్రాయపడినారు.

(౧) పైనచెప్పినట్లుగా గరిసెలలో తడి ఏమిన్నీ లేకుండా చేయుట,

(౨) ధాన్యములో బూడిదను లేక మైలుతుత్తును కలుపవలెను,

(౩) ఉప్పును, లేక పసుపును, ఎండిన తులసిఆకులను లేక వేపఆకును కొందరు ధాన్యములో కలిపి యుంచెదరు,

(౫) పదవధాన్యాలను ఎగ్రముమ్మపట్టించి ఎండించి గరిసెలలోపోసిన పురుగాదవు.

ఈ విషయములో ఎక్కువపరిశోధించునట్లు అనుసునాదాలను చేసే ప్రభుత్వము ఎక్కువశ్రద్ధ వహించి రైతులకు సరియైనమార్గమును చూపించవలెను. తమకున్నూ ఇప్పుడు అందరికంటె యెక్కువ అవసరమైనదికదా!

ప్రభుత్వం మీద నమ్మకం పోయింది

ఢిల్లీశాసనసభలో ఆర్థికబిల్లుపైన మాట్లాడుచు కాళీకర్ గారిట్లు తీవ్రముగా బ్రిటిషిండియా ప్రభుత్వాన్ని విమర్శించిరి.

దేశపరిపాలన చాలా అధ్వాన్నముగా ఉన్నది. దేశజనులకున్యాయము కాని విదేశీవారికి నిపుణులని పేరుపెట్టి విరివిగా దిగుమతిచేసి నౌకరీలిచ్చుచున్నారు. ఇక మీ న్యాయస్థానాలగతి యెంతకు వచ్చినదంటే ప్రభుత్వమువారే తమ న్యాయస్థానాలను నమ్మరనుటకు ఆర్డినెన్సు నం. ౩ సాక్షి అనునదే నిదర్శనము.

పరిశ్రమల స్థాపించిన ధనికులైనా ప్రభుత్వము పట్ల తృప్తి పడినారా అంటే అదిన్ని లేదు. పెద్దపెద్ద పరిశ్రమలను పెట్టి వస్తువులనిర్మాణము చేసేదానికి కావలసిన మెషీనులను తెచ్చియేర్పాటు చేయ్యం డయ్యా అంటే చేయలేదు. మరి చిల్లరపల్లరగుండీలు బ్రష్షులు చేసుకొనండని సెలవుపెట్టితే యెవరికి తృప్తి ఉంటుంది."

వ్యవసాయకులకు భూస్వాములంటే నాల్గంతల ధరలు తమ సరకులకు దొరుకుచున్నది చూచినాను అని అంటే యేమిలాభం. అంతడన్నా వారున్నూ వారి పిల్లలున్నూ రెండుపూటలు కడుపునిండా తినుటకు గతిలేనివారైనారు.

హృదయనాథ కుంజ్రూ గారిట్లన్నారు.

నేను ఈ బిల్లుశాసనాన్ని ఆమోదించను. ఈ ప్రభుత్వము తనబాటు తనదే అనుపొగరు మెండితనాన్ని వహించినది. ఈ దేశములో ఇవుడు పెద్ద అప్పులు తీసుకొంటున్నారు కదా. అదెందుకని? ఇంగ్లాండువారు యుద్ధానికిగాను ఈ దేశములో తీసుకొన్న బాకీలతో పరిపుచ్చుచున్నారు! ఇంత వరకు ౫౦౦ కోట్లు రూపాయీలు అప్పును తీసుకొన్నారు. నిలువధనమైన ఇండియా వారు రూపాయిల వడ్డీ నిచ్చుకొంటున్నారు. ఇంగ్లీషు వారు ఒక చిన్నర మాత్రమే యిచ్చుకొంటున్నారు. ఈ అన్యాయాన్ని తొలగించిందా? బర్మాయుద్ధమును గూర్చి దేశానికి సరిగా వార్తలు తెలుపరు. సర్వ్యసేనానిప్రత్యములన్నట్లు మొన్న మణిపూరులోని యుద్ధవివరాలు తెలుసుకొంటిమి, మాకు మణిపూరులోని యుద్ధవార్త చాలా చాలా ముఖ్యమైనది. దీనినింతకాలము ఆగబట్టినదేల? సేనాని గారు పరిస్థితినిదగ్గించి చెప్పినాడనుకోటూ వు. వీధిలోని జనులు దాన్ని వేరేవిధముగా పెంచుకొని చెప్పుకొనుచున్నారు ఇండియా మీగికి జపాను వారు రాలేరాడని ఇన్నాళ్లుచెప్పినారు. ఒక నాడు దయుంలేచి కండ్లు నులుపుకొని చూచేవరకు వాడు ఇండియామీద దండయాత్ర చేయనే చేసినాడు. హిందూస్థాన సిపాయీలకు సోల్జరుకిచ్చే జీతంలో మూడవవంతే యిస్తున్నారు. ప్రభుత్వవిధానం మూలాన దేశములో అన్ని వర్గాలవారున్నూ ప్రభుత్వాన్ని నమ్మకుండా అయిపోయినారు.

వైస్రాయికి పత్రికా సంపాదకుల విజ్ఞప్తి

అఖిలభారత పత్రికాధిపతులు వైస్రాయిగారికొక లేఖను ౧౨ జనవరి నాటికి తేదిన వ్రాసిరి. అందిట్లున్నది. "దేశమంతటా బ్రిటిష్ వారి అభిప్రాయముల పట్ల అసంతృప్తి ప్రబలియున్నది. రాజకీయప్రతిష్టంభనమును అట్లాగే యున్నాయి. దేశమునందలి కొన్ని దేశాలప్రజలు క్షామపీడితులు కావటము, దేశక్షేమ సమస్యల గారు. అప్పుడప్పుడు వారుకలిసి రాజకీయ ప్రతిష్టంభనాన్ని తొలగించి ఇండియాదేశ సన్నాహాలు గట్టిగా చేయాలి ఇందువిషయమున ఆలస్యము కూడదు.

ఈ ఆశయాన్ని సాధించే నిమిత్తం మా సహకారమెల్లప్పుడూ సిద్ధముగా యుంటుంది. మహాత్మ గాంధీ మొదలైన నాయకులను వెంటనే వదలి, వివిధవర్గాల వారు కలిసి జాతీయప్రభుత్వము స్థాపించాలి.

బలవంతపు సేద్యము

బొంబాయి ప్రభుత్వము వారు, ఆహారపదార్థాలను విధిగా పండించేటట్లు చేయుటకు గాను ఒక శాసనమును చేయుచున్నారు. ఈ శాసనమును, ధిక్కరించినవారికి, శాసనప్రకారము సాగుచేయబడని ప్రతియెకరానికి లేక అందులోని భాగమునకు రు ౧౦/౪ జూర్మానా విధించబడుటయే గాక, ఆ భూములలో పండించిన పంటలుగూడ జప్తు చేయుటకు న్యాయస్థానమునకు అధికారము యివ్వబడును.

ప్రజాబంధు ఉగాదిసంచిక

ప్రకాశకులు ప్రజాబంధు వారపత్రిక, ౩౯ ఆండర్సన్ వీధి, మద్రాసు. వెల ౧౨ అణాలు ఇందు ౧౨౦ పుటలున్నవి చాలా పటాలున్నవి. చిత్తరువులున్నవి. మంచికాగితాలు, మంచిఅచ్చు ఈ కాలానికి వెల అల్పమేఅనిపించును. సంచిక చాలా ఆకర్షణీయంగా ఉన్నది. ఈ సంచిక విశేషముగా సారస్వతాని కుపయోగింప బడినదని ప్రకాశకు లన్నారు, ఇందు కథలు చాలా కలవు. పాతవారు కొత్తవారు రచయితలలోనివారు ఇందు వ్రాసినారు. కథలతర్వాత పద్యాలు పాటలు రెండవ స్థానంవహించును. కాగితాల కరువులో కూడా ఈ సంచిక వెలువడుట పత్రికావారి యుత్సాహ సామర్థ్యాలను తెల్లపరచును:

కచ్చేరీకాలం మార్పు

హైదరాబాదు ప్రభుత్వమిట్లు శాసించుచున్నది

కచ్చేరీలలో పనులెక్కువైనవి, అందుచ్చేత ఇక ముందు అన్ని కాలాలలోనూ కచ్చేరీలన్నియు ౧౦ గంటలనుండి సాయంత్రము ౫ గంటలవరకు పనిచ్చేయును,

ఎండకాలములో కూడా ఇదేవిధముగా పని చేయును, అయితే పాఠశాలలు మాత్రము ప్రొద్దునటనుండి మధ్యాహ్నము ఒంటిగంటవరకు పని చేయును,

సికింద్రాబాదువారగు డి-ఎచ్-సత్యనారాయణ అను కాంగ్రెసు వర్కరు మోటరుప్రమాదమువలన రెండువారాలనాడు చనిపోయిరి. వారిస్మారక సభ సికింద్రాబాదులో శ్రీ బాజీకృష్ణారావుగారి అధ్యక్షతములో జరుగును.

* *

ఉగాదినాడు ఆలియాబాదులో రెడ్డియువజన సంఘమువారు రాత్రి పాఠశాలఉత్సవం చేసినారు. శ్రీ రాజాబహద్దురు వెంకటరామారెడ్డిగారానాడు దానికి అధ్యక్షత వహించినారు కృష్ణస్వామి ముదిరాజుగారు మాట్లాడినారు. రాజాబహద్దరుగారు స్కూలువిద్యార్థులకు బహుమతులు పంచిపెట్టిరి, మరియు తాము స్వయముగా రూ ౨౫, విరాళమిచ్చిరి, ఏ-నారాయణరెడ్డిగారు రూ ౨౧, బి-వెంకటస్వామిగారు రూ ౫, పాఠశాల కిచ్చిరి.

* *

ఆనెగొంది లెక్కల కీజు!

కమ్యూనిస్టు

[illegible]

చాలెంజి

[illegible]

ఆత్మస్తుతులు

[illegible]

ఆనెగొంది లెక్కలు

[illegible]

వారికోర్లు ఎనిమిది మరిచియుంటేను వారికోరకని దాని మాత్రం గుంజాయిషి పెట్టుకొన్నట్లున్నది.

ధర్మకర్తల ధర్మలెక్కలు

ఈ లెక్కలను ఖాతాగా అడావా పట్టివలె కూడితే యీ విధముగా తేలుతున్నవి.

ప్రయాణాలకు వ్యయం	రూ	[illegible]
ఫలహారం భోజనం, వ్యయం		[illegible]
[illegible]		[illegible]


[illegible]

మినర్వావారి మరియొక చిత్రరత్నం!!

ఇంతవరకు తెరకెక్కని నూతన విషయం, నూతన రచన
నూతనపక్కి, అంతా నూతనమే!!!

ఉల్టీగంగా

పాశ్చాత్య నాగరికత దేశానికి లేదు!
సాదా జీవితం గడపండి! అనే ప్రబోధాలు చెవికెక్కవు. స్త్రీ స్వాతంత్ర్యాభిలాష ఎక్కువైంది. పురుషప్రపంచాన్ని మహిళాప్రపంచ మాక్రమించింది. పురుషుడు వంటింట్లో చేరాడు.
కాలం గడచింది స్త్రీల పరిస్థితి దుర్భరమైంది మళ్ళీ పురుషుడే వారి రక్షణకు పూనుకోవాల్సి వచ్చింది
ఏమిటీ చిత్రం?



—○—

తారాగణము ప్రమీలా, సాదిక్ అలీ, సురేష్ బెనర్జీ, గులాబ్, బిబ్ రాణీ, సాదత్ అలీ.

నేడే ప్రారంభము.

నిషాత్ సినిమా సుల్తాన్ బజారు హైదరాబాదు

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరుమాసములకు „ 3-10-0 „
ప్రభుత్వండియాలో సంవత్సరము చందా 6 కల్దారు
విడి ప్రతి 0-1-6
పాత ప్రతికి వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 90

Published on every Monday and Thursday· Hyderabad·Dn·

6—4—1944

పెండ్లిలేదు - పెడాకులులేదు.

పోలీసు జవాను చేసిన మోసం

బంగారంకొరకు పెండ్లి అయినదని దబ్బచ్చి ప్రకటించుకొన్నాడు.

నాకూతురైన వెంకటమ్మ బాల్యములోనే విత్తంతువగుటకు వరిచి పునర్వివాహము చేయవలెననే సంకల్పము కలిగియుంటిని. నా బంధువర్గములో చేరినవాడగు బుశిరెడ్డి రంగారెడ్డి జిల్లు సాజు ద్వారా వరాన్వేషణ జరుగుచుండెను, దీనిఫలితముగా రా. సి. రామారెడ్డి బి.ఏ.,గారు వరుడుగా నిశ్చయింపబడిరి. ఇది యిట్లుండగా బుసిరెడ్డి రంగారెడ్డిగారి తమ్ముడగు కొండలరెడ్డి (సిటీపోలీసు కానిస్టేబిలు) నాస్వగ్రామమగు కొలిగారవరమునకు వచ్చి తమయన్న బంపితే వచ్చినానని ఇంటివద్ద వివాహముచేయుటవో సనాతనాచార ప్రియులగు బంధువులు ఇతరగ్రామస్థులు ఆటంకము కల్పింతురేమోనని శంకచే పిల్లనుమాత్రము తీసుక వచ్చుటకు తమ యన్నగారు చెప్పినారనియు మరియు వరుడుకూడా ఈవిధానమునే చూపినాడని హైదరాబాదులో శ్రీ రామారెడ్డి బి.ఏ.గారితో వివాహము జరుగునని నాకు వచ్చిచెప్పగా, వీరిమాటలకు మోసపోయి నాకూతురును వకత్రైనే వీరివెంట పంపించితిని. కట్టంగూరువరకువచ్చి హైదరాబాదు బస్సు వెళ్ళిపోయినదని భువనగిరికి వెళ్ళేబస్సులో హైదరాబాదుకు వెళ్ళవచ్చునని సమాధానముచెప్పి భువనగిరి మార్గంగా ఘటకేశ్వరమునకు చేరినతర్వాత అక్కడ యేదోసభగా నున్నదని ఆసభలో పాల్గొనిపిదప హైదరాబాదుకు వెళ్ళవచ్చునని నాకూతురుకు సమాధానముచెప్పి అక్కడ కొంతకాల మాగిరట. తరువాత నాకూతురుతో కొండలరెడ్డి తనయిల్లు చేరుకొనెను. వరుని ఇల్లెక్కడననియు, వివాహ మెప్పుడు జరుగుననియు నాకూతురువిచారించగా ఏమేమో సాకులు చెప్పుచుండెను. నా కూతురు మెడమీదనుంచి 36 రూపాయలు గల తులముల బంగారం తీసుకొనెను. కొనకు తానే వివాహము చేసుకోదలచినానని చెప్పినాడట.

ఇదియిట్లుండ నా స్వగ్రామము వారు పిల్లనివిధముగా ఒంటరిగా పంపించుట తప్పనియు, సనాతనులకు భయపడి ఇలాటిలౌక్యము బడయుట హాస్యాస్పదమనియు, పునర్వివాహము చేయదలచినపుడు రాద్ధాంతముగా యింటివద్దనే చేయవలెనని నన్నుతూలనాడుటచేతను హైదరాబాదుకువెళ్ళి జిల్లుసాజు రంగారెడ్డిగారివద్దకు వెళ్ళి నాపిల్లవిషయం విచారించగా అయుం తనకేమి తెలియదని, తనతమ్ముని తాను పంపలేదని చెప్పగా కొండలరెడ్డి యింటికి వెళ్ళితిని. మిక్కిలి అకార్యముతో ఎంతో బాధపడుచున్న నాకూతురునుకలుసుకోగా జరిగిన మోసమంతా స్పష్టపడెను. నేను నాకూతురు కియ్యదలచిన భూములు సువర్ణమున కాసపడి భార్యాపిల్లలుగలిగిన కొండలరెడ్డి ఇలాటినైచ్యమునకు సిద్ధపడినాడని తలచి నాకూతురును వెంటతీసుకొని స్వగ్రామముచేరితిని.

పిదప క్షేమేముల లీడరగు రాని నారాయణరెడ్డిగారు అర్గుల అనుచరులతో ఒక టేక్సీ మోటరులోవచ్చి నాకూతురుయొక్క వివాహము కొండలరెడ్డితో జరిగినదని, పిల్లను పంపించవలెననే ధోరణిలో మాట్లాడిరి. బందిపోటు దొంగలవలె దౌర్జన్యముచేసి మోటారులోపిల్లను తీసుకపోవురేమోనని శంకించి అక్కడ కూడియుండిన పలువురు క్షేమేముల లీడరుకూ, ఆయన శిష్యులకూ, లక్ష్మణుచేసి పంపించుటకు నుదేశించి, మాటలలో తీవ్రతను కనపర్చగా వర్చతో ప్రయత్నం సఫలముకాదనియు హైదరాబాదుకువెళ్ళి కొత్వాలుగారితోచెప్పి ఏమేమో చేస్తానని క్షేమేము నాయకుడు శిష్యవర్గముతో హైదరాబాదుకు వెళ్ళిపోయెను.

నాకూతురు వివాహము కొండలరెడ్డితో జరిగినదని పత్రికలద్వారా వీరు దుష్ప్రచారము చేయుచున్నారని తెలిసి జరిగిన ఉదంతమంతా నలుగురికి తెలియుటకై పత్రికాముఖమున ప్రకటించుచున్నాను. దేశసేవకులని చెప్పుకొనుచు ఈ క్షేమేములు ఇలాటి అవినీతికరమగు పనులుచేయుట గర్హింపదగినది.

ఇట్లు,

బాడాజానకి రామారెడ్డి

మ. గోలారం

తప్పుడేప్పిల్లలను చంపినాడు

గోరకపూరు యిలాకాలో వంటూరా గ్రామవాసియైన రంజాబా అనే అతని యింట్లో మూడు దినములు వరుసగా నూటికిలేక ఉపవాసమున్నారట. పిల్లలుఆకలి బాధకు తాళలేక ఏడుస్తూంటే ఆకలి బాధ తాళలేక తినయిద్దరు పిల్లలనూ లాఠీతో కొట్టిచంపినాడట. తనప్రాణముగూడా తీసుకొనుటకు ప్రయత్నము చేయుచుండగా పట్టుకొని న్యాయస్థానానికి తీసుకొనిపోయిరి. అతనికి జన్మఖైదు విధించబడెను. మునసీబుకూడ తప్పనకాదు... నుచే ఆకలిపట్లు చేసినాడేగాని అతనికి చేరతావి ప్రాణముతీయవలెనని, ... కొంచెము తగ్గించవచ్చునని న్యాయస్థానముకూడ రాష్ట్రప్రభుత్వానికి సిఫారసుచేసినారు.

క్రొత్తపత్రికలకు అనుజ్ఞదొరకదు

హైదరాబాదు ఏప్రిల్ 4

మ.ఘ.వ. నిజాంప్రభుత్వ ప్రకటనసారాంశము తెలుపుచున్నాము:—

— 1353 ఫ ... వరకేదైన కారణము కలవు నవముసంబంధ క్రొత్తపత్రికలు ప్రచురించుటకు అనుమతి యివ్వబడదని ప్రకటించియున్నది. ... ఇదివరకుపుట్టిన ... పనికిరాని ... వారి ... ప్రజాహిత కార్యములకై ఆవశ్యకమని ప్రభుత్వానికి నమ్మకము కలిగినప్పుడే ... పత్రికా ప్రచురణకు అనుమతి యివ్వబడును. ... వేయవచ్చును.

ఉర్దూ పండితభాషకు శతాంశ పరిమాణము

మ. ఘ. వ. నిజాంగారి మదింపు

మ. ఘ. వ. నిజాంగారు 1353-ఫ ... నాటి సంచిక ఫర్మానా ... ఇట్లున్నది.

"(1) వ్యాకరణులు, పండితులు, శాస్త్రజ్ఞులు నూటికి 90 మందికలరు. వారికది పదకోశాము; ... ఏర్పడినది.

(2) అరబీ పార్సీ పారంగతులు ... వారలు ... "లాయకు" లైనవారు నూటికి ... 9 మంది.

(3) విద్యావంతులైన ... స్త్రీలు నూటికొక్కరు లేరా ... ఉర్దూ పాండిత్యభాషయందుస్తూను మాట్లాడుదురు. మామూలి సంభాషణను మాట్లాడే స్త్రీలు నూటికి 10 మందికన్న యెక్కువగా లేరు.

ముందునకు ప్రవర్తకులైన అరబీ ఫార్సీ నేర్చుకొను అభిలాష లేదా ... గ్రహించరో లేదా ... కొంచమైనా దానికి గౌరవము లేనో అట్టివారు నంబరు (1) (2) లో చేరరు.

... చాలామంది ... వారు కొంచెము ... విద్యవలని లాభమూ కానరాదు. పూర్వములో ఆనంబరాలు కలిగి సాధారణంతో విద్యనేర్చినవారు మంచిపనులు జేసి తమపేరులను స్థాపించుకొనిపోయిరి. ఇప్పుడట్టివారు లేరు. అందుచేతనే మాదినమంతయు కల్గాపోయినది కన్నదంతయు కథఅయిపోయింది"

10వ ఆంధ్రమహాసభ

పైసభ కోసం స్థిర తాత్కాలిక ఆహ్వానసభ్యులు మహాసభ వ్యయానికిగాను రు. 2000 నల్లగొండజిల్లాలో రు. 3000 యితరతెలంగానాజిల్లాలలో వసూలు కావలెనని అడుగుతున్నారు. ఇంతవరకు 10 సభలు జరిగినాయిగదా ఏజిల్లాలో సభజరిగితేఆజిల్లావారే వ్యయమంతా భరించినారు. కామరేడ్లు కొత్తపద్ధతి ప్రారంభించి యితరజిల్లాలను ఇయ్యమని అడుగుతున్నారు. ఇతరజిల్లాలు ఒకదమ్మిడీ కూడా యియ్యగూడదు. పిల్లావారు పిలిచినారో ఆజిల్లావారే అంతా యిచ్చుకోవలెను. చేతకాకపోతే మహాసభ కోరుకొని చాలించుకోవలెను. అయినా 10వసభ స్వాహాచేసి 11 వ మహాసభలో ఏమిసాధింతురు? తెల్లేనుగుమధించునట్లుగా ఉంది యీవ్యవహారం! కూటికి గతిలేకదొరుకని యీ కాలములో రాకపోకల సౌకర్యాలులేని కాలములో పెట్రోలు సరిగాదొరకక కిరోసినూ సరిగాదొరకక ... చేయుకాలములో యింత వ్యయ మెందుకు? ... కామరేడ్లకు తప్పదుమ్ములేకపోవచ్చు. యీమహాసభ కాబట్టినట్లు కానగాదు. కామరేడ్లు 10వ ఆంధ్రమహాసభలో ... సభవారు ... గదా! అధికారము లేనప్పుడే ... ప్రదర్శించుచుండిరి. ఇప్పుడధికారము వహించి ... చేయుచున్నారో యేమో! ఈ "లాల్లీ" ... వేలు కావలెను! 10వసభకు 10వేలైతే 11కు సరిగా కుదురుతుందా?

—అల్లమరాజ

చందాదారులకు సూచన

మాకార్యాలయమునకు ఉత్తరములు వ్రాసేవారు తమ చందా నంబరు లేక రూపాయలు చెల్లించిన తేదీ తెలుపవలెను. అట్టివాటికే జవాబు వ్రాయబడును. మా జవాబు కోరువారు జవాబుకార్డుగాని స్టాంపులుగాని పంపినచో జవాబు వ్రాయబడును. తమ చిరునామాలు సరిగాను విడివిడిగాను వ్రాయుండి.

ఇట్లు

మేనేజరు గోలకొండపత్రిక

బెంగాల్ రైల్వే ధ్వంసము

బెంగాల్ నందలి గోరఖ్‌పూర్-... జారియాజంక్షన్ రైల్వేలైను తెగగొట్టబడిన విషయమును చర్చించుటకై శాసనసభలో ఆనరీ చౌదరిగారు అత్యవసర తీర్మానము ప్రతిపాదించినారు. అది త్రోసివేయబడినది.

మద్రాసు రాష్ట్రమందలి సుప్రసిద్ధ దేశ నాయకులగు శ్రీమతిదుర్గాబాయమ్మ అధ్యక్షతనుగారు సికిందరాబాదులో హైదరాబాదునకు వచ్చుచున్నారు శ్రీమతి రంగమ్మ ఓ. బిల్ రెడ్డిగారి గృహమునందు ఉండును.

హైదరాబాదు మహిళా సంఘము పక్షమున రెడ్డిహాస్టల్ నందు సభ జరుగును.

. . .   . . .

నల్లకొండపల్లిలో విగ్రహారాధనాంధ్రభాషానిలయములో ... రేటి సాయంత్రము సాధారణ సభ్యులసమావేశము జరిగినది నూతన కార్యనిర్వాహకవర్గసభ్యులను ఎన్నుకొనుట జరిగినది అధ్యక్షులు: డాక్టరు, బి. ... వెంకటేశ్వరావు గారు కార్యదర్శులు: రా. రంగారావు పురిలో రనరు సభ్యులు కె.లక్ష్మీనర్సింహారావు

గ్రంథాలయమునకు విరాళము లొసంగిన ఈక్రింది దాతలకు కృతజ్ఞ తావందనము

శ్రీ పసుపులేటి సత్యనారాయణ	15-0-0
పసుపులేటి లక్ష్మయ్య	5-0-0
అనుమోల రామలింగం	5-0-0
కంబంపాటి ప్రకాశం	5-0-0
గంగా లక్ష్మీనారాయణ	5-0-0

వివిధ వార్తలు

మార్చి నెల తేదీన కలకత్తా పరిసరస్థితిలో విమాన నొకటి పడిపోయినవల్ల 10 పురుషులు, ... స్త్రీలు, యిద్దరుపిల్లలు యింకొమ్మగ్గురు, పొత్తమ 38 మందికి ... సంభవించినది. కొన్ని యిండ్లు కూలబడుటవల్ల చాలామందికి ... అస్వస్థతకులోనై పోయిరి.

*   *

అండమానులోని ఇండియాలీగ్ ప్రతినిధి అయిన కర్నల్ వాన్‌గారు ఒక మహాసభలో ఉపన్యసించుచు, ఈ భారతీయసమస్యను సరిచేస్తే కాని బ్రిటిషువారు కదలజాలరు, ప్రభుత్వానికి ప్రజాభిప్రాయమునకు అవ్యవహితము ... అని చెప్పిరి.

*   *

కలకత్తాలో విమానదాడివలని నష్టాలు వార్తను ... తనసోదరునికి జాబువ్రాసి నాదస్సు తేకమూల్లు సర్ ... తహసీల్దార్ ఆనే అతనికి రు 40 జరిమానా లేక ఒక ... కఠినశిక్ష విధింపబడినది.

*   *

ఆర్-ఏ-ఎఫ్- వారి సమనలు ... క్రొత్త రక పువిమాన మొకటి అండనునుండి ఢిల్లీకి 30 గం ... కాలములో రాగలిగినది. అంతే మునుపు సంపాదించటానికై బాకుంబా మామూలు వేగముతో వచ్చినది. గొప్పబరువుకు మోసుకొని రరా గంటలలో చేరవలెనని అనుకొన్నారట కాని అది ముందుగానే వచ్చి చేరింది.

*   *

Printed and Published by G. ...krishna Reddy at the Golkonda Power Press, Hyderabad   Editor S. Prathap Reddy, B.A. B.L.